విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

ఆదివారం 12 జనవరి, 2025. 4 పేజీలు

నగరంలోని పార్కుల అభివృద్ధి : మంత్రి నారాయణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలో 24 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. శనివారం సాయంత్రం ఏసీ సెంటర్లో మదీనా వాచ్ వారు అభివృద్ధి చేస్తున్న పార్క్, వాటర్ ఫౌంటెన్ మంత్రి నారాయణ పరిశీలించారు. నగరంలో మరి కొన్ని ఫౌంటెన్లను అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చిన మదీనా వాచ్ కంపెనీ ఇంతియాజ్ వారి కుమారులను మంత్రి అభినందించారు. వారిని ఆదర్శంగా తీసుకుని సక్సెస్ఫుల్ వ్యాపారులు కన్స్ట్రాక్టర్లు ముందుకు వచ్చి సేవా భావంతో పార్కుల అభివృద్ధికి సహకరించాలని మంత్రి కోరారు. ప్రైవేటు వారి సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి చెప్పారు. ఈ పార్కుల్లో అవసరమైన క్రీడా పరికరాలు ఎక్విప్మెంట్ సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పార్క్ల నిర్వహణ సేవా భావం ఉన్న ప్రైవేటు వారికి ఇస్తామన్నారు. నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా మోడల్ సిటీగా రూపొందించాలని 14-19లో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు తదితర పనులు చేపట్టామని తర్వాత వచ్చిన ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రంగ మయూర్ రెడ్డి, కార్పొరేటర్ ప్రశాంత్, విజయ భాస్కర్ రెడ్డి ,మదీనావాచ్అధినేతలు పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజ స్థాపనే అంబేద్కర్ లక్ష్యం

: వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా వుందిఅని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిఅన్నారు, సమాజంలో అట్టడుగు వర్గాలకు అధికారంలో భాగస్వామ్యం కల్పించిన ఘనత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్దేనన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి . కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డితో కలిసి ఆయన బుచ్చిరెడ్డి పాళెం మండలం దామరమడుగు గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయాన్ని సందర్శించిన వేమిరెడ్డి దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావి తరాలకు తెలిపేలా ఆయన జ్ఞాపకార్థం అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట చేసిన జగదీష్ మిత్రబృదాన్ని అభినందించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యుడిగా స్థానిక యువతకు ఉపాధి కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలను వివరించారు. కొడవలూరు మండలంలోని ఇఫ్కో కిసాన్ సెజ్ లో 2 లక్షల కోట్లతో సెమి కండక్టర్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్తో పాటు మరో 2,000 వేల కోట్లతో లిథియం ఐకాన్ బ్యాటరీ, ఇథనాల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు రానున్నాయన్నారు. ఉలవపాడు మండలం రామాయపట్నం వద్ద 95 లక్షల కోట్ల వ్యయంతో బీపీసీఎల్ రిఫైనరీ రానుందని ఈ భారీ పరిశ్రమల రాకతో జిల్లాలో దాదాపు 40 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్కుల నిర్మూలన మహిళా సాధికారత కోసం పోరాడి సాధించిన అభ్యుదయవాది అని కొనియాడారు. దళిత అభ్యున్నతి కోసం ఆయన పోరాటాల కారణంగానే నాడు రామనాథ్ కోవింద్, నేడు ద్రౌపది ముర్మ లాంటి సామాన్యులు రాష్ట్రపతులు కాగలిగారన్నారు. తన గెలుపుకు కృషి చేసిన దామరమడుగు వాసులను అభినందిస్తూ ఎన్నికల సందర్భంగా యిచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, బుచ్చి తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ శ్రీహరి స్థానిక నాయకులు టిడిపి సీనియర్ యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణారెడ్డి, టిడిపి బుచ్చి మండల రూరల్, అర్బన్ అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎం వి శేషయ్య, కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సర్వతో ముఖాభివృద్ధే లక్ష్యం

- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:: గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖమంత్రిఆనంరామనారాయణరెడ్డి చెప్పారు. శనివారం సాయంత్రం ఏ ఎస్ పేట మండలం జమ్మవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. గ్రామంలో రూ. 4.80 లక్షలతో నిర్మించిన రెండు క్యాటిల్ షెడ్స్ ను, 8 లక్షలు తో నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి ప్రారంభించారు. తొలిసారిగా మంత్రి హోదాలో జమ్మవరం గ్రామానికి విచ్చేసిన ఆనంకు గ్రామస్థులు, అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో గ్రామాల అభివృద్ధిని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసిన పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించి గ్రామాల్లో ఏ ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదన్నారు. ప్రజలందరి ఆశీర్వాదంతో అధికారం చేపట్టిన తమ ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 10 కోట్లతో సిమెంట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలలో మరో 10 కోట్ల నాబార్డ్ నిధులను కూడా గ్రామాల్లో తారు రోడ్డు నిర్మించేందుకు మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నట్లు చెప్పారు. గ్రామాల్లో పశుసంపదను పెంచేందుకు ఉపాధి హామీ నిధులతో క్యాటిల్ షెడ్స్ చెప్పారు. జమ్మవరం గ్రామంలో రామాలయం అభివృద్ధికి 80 లక్షలు, కాకర్లపాడు లో మాతమ్మ ఆలయ అభివృద్ధికి 15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచేసి వెళ్లిపోయినప్పటికీ ఎక్కడా కూడా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా ఉద్యోగులకు జీతాలు, వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు పెంచి అందిస్తున్నట్లు చెప్పారు. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా అమలు చేస్తున్నట్లు. పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఆర్థిక సాయం పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు, మండల పరిషత్ లకు పెద్ద ఎత్తు నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు, స్థలాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. జల్జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలోజడ్పీ సీఈవో విద్యారమ, డ్వామా పిడి గంగాభవాని, పశుసంవర్ధక శాఖ జెడి రమేష్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ ఈ అశోక్ కుమార్, డి ఈ ఏడుకొండలు, సర్పంచ్ దొరసానమ్మ, ఎంపీటీసీ సుశీల, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో కోడి పందేలు, జూదాలు నిర్వహించొద్దు: ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో ఎవరైనా పేకాట, అసాంఘిక కార్యక్రమాలు, కోడిపందేలను ప్రోత్సహించవద్దని, బెట్టింగులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని, కోడి పందాలు నిర్వహించినా, పాల్గొన్నా వారిపై చట్టపరమైన కఠిన చర్యలు. ప్రత్యేక బృందాలతో ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ పటిష్ట నిఘా ఏర్పాటు. ప్రజలందరూ సంప్రదాయ క్రీడలలో పాల్గొని ఇంటిల్లిపాది సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఎస్పీ జి.కృష్ణకాంత్ కోరారు. ప్రజలకు ఆయా పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. గతంలో పేకాట, కోడి పందాల్లో అరెస్టయిన వ్యక్తులను మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేటు వద్ద బైండోవరు చేయాలని ఆదేశాలు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలు గానీ, కోడిపందాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే డయల్ 112 కు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. మూగ జీవాలను హింసిస్తే, ప్రెవేన్షన్ అఫ్ క్రూల్టీ టూ అనిమల్స్ యాక్ట్ 1960 కింద కేసులు నమోదు చేసేలా ఆదేశాలు జారీ చేశామని, అసాంఘిక కార్యక్రమాల జోలికెళ్లకుండా ఉండాలి అని అదేశించారు.

చంద్రబాబు నాయుడు పేదల పక్షపాతి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనారోగ్య పీడితులను ఆదుకున్న చంద్రబాబు నాయుడుకి వేమిరెడ్డి దంపతులు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ లోని వారి నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణి చేశారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు 7 విడతలుగా 40 మంది అనారోగ్య పీడితులకు 85 లక్షల 65 వేల 387 రూపాయలు మంజూర్యాయన్నారు. 7 వ విడతలో ఇందుకూరు పేట కొత్తూరుకు చెందిన షేక్ మనీషా కు 6 లక్షలు, కోవూరుకు చెందిన చింతా అనూష 1 లక్షా 50 వేలు, కొడవలూరు కొత్త వంగల్లు గ్రామానికి చెందిన 85 వేలు, కొడవలూరు గ్రామానికి చెందిన షేక్ నకీబ్ హబీబా 60 వేలు, బుచ్చిరెడ్డి పాళెం పట్టణానికి చెందిన మనోజ్ కుమార్ కు 51 వేలు, కోవూరు గ్రామానికి చెందిన నెల్లూరు నాగరాజ కు 50 వేలు, విడవలూరు గ్రామానికి చెందిన దద్దోలు తిరుపతి 50 వేలు, దామరమడుగు గ్రామవాసి రాగిహాకిష్ 39 వేలు బుచ్చి మండలం చెల్లాయపాయం వాసి అత్తిపాటి రామకృష్ణ కు 35 వేలు, విడవలూరు కు చెందిన పచ్చిపాల పద్మకు 35 వేలు మొత్తం 11, 64 , 658 వేల చెక్కులు పంపిణి చేశారు.

దివ్యాంగులను ఆదుకున్న విపిఆర్ ఫౌండేషన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :మానవ సేవే మాధవ అన్నది వారి నైజం. ఆపదలో వున్న వారిని ఆదుకోవడం వారి స్వభావం. మొన్నకు మొన్న ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని 155 మంది దివ్యాంగులకు తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా బ్యాటరీతో నడిచే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ ఉచితంగా అందచేసి తమ ఉదారతను చాటుకున్న వేమిరెడ్డి దంపతులుశనివారము ఇందుకూరుపేట, విడవలూరు మండలాలకు చెందిన మరో 7 గురు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ అందచేశారు. నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లోని వేమిరెడ్డి నివాసంలో జరిగిన ట్రై సైకిల్స్ పంపిణి కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డిప్రశాంతిరెడ్డిపాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేసిన శ్రీ సేవానాధమ్ ట్రస్ట్

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు మండల కేంద్రంలోని ఏక లవ్య కాలనీ లో శనివారం శ్రీ సేవానాథమ్ ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. దుప్పట్లు ఎవరికి అవసరమో గుర్తించి విడతల వారీగా పంపిణీ చేస్తామని వారు తెలిపారు. ట్రస్ట్ వార్షికోత్సవం నాడు 1000 మందికి దుప్పట్లు పంపిణీ చేసింది తెలిసిందే. ఇంకా దుప్పట్లు అందని నిరుపేదలను గుర్తించి వారి ఇళ్ల వద్దకు వెళ్లే అందజేస్తామన్నారు. ఏకలవ్య కాలనీవాసులు ట్రస్ట్ ఫౌండర్ మాచిరెడ్డి శ్రీనాథరెడ్డికి ట్రస్ట్ సభ్యులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

చెన్ను బాలకృష్ణా రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని బొజ్జనపల్లి గ్రామంలో ఈ నెల 8 వ తేది నుండి 10 రోజు లు జరిగే నియేజక వర్గ చెన్ను బాల కృష్ణా రెడ్డి మెమోరియల్ క్రికెట్ టో ర్నమెంట్ 30 టీమ్‌లు పాల్గొన్నాయి. జరుగుతున్న టోర్నమెంట్‌లో 11 వ తేది వరకు 14 టీమ్‌లు పోటీలలో పాల్గోనగా ఏడు టీమ్ లు విజేతలుగా నిలిచాయని 4 వరోజు శనివారం చాగణం -2 టీమ్ తో సిద్ద వరం టీమ్ పోటీ పడగా సిద్ద వరం టీమ్ విజేతగా నిలిచిందని. పోటీ లు కోనసా గుతాయని చెన్నుబాల కృష్ణారెడ్డి మెమోరిరల్ క్రికెట్ టోర్న మెంట్ స్పాన్సర్ మరియు అగ్గిసై జర్ మూరం రెడ్డి వినయ్ కుమార్ రెడ్డి తెలియజేసారు.

సయ్యద్ ఆరీఫాకు సన్మానం

విశాలాంధ్ర-రాపూరు:ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురా లు, దేశంలో మహిళాల విద్యకోసం కృషి చేసిన మొదటి తరానికి చెంది న వారిలో ఫాతిమా షేక్ ఒకరు. సావి త్రీబాయి స్నేహితురాలు 'సహ ధ్యోగి మరియు పూలే దంపతులు గుహ బహిష్కరణకు గురైనప్పుడు వారికి ఆశ్రయం కల్పించి ఆదుకు న్నారు. అలాంటి మహనీయురాలి జయంతి సందర్భంగా అనుభవం అంకితభావం కలిగిన ఉపాధ్యాయు రాలు సయ్యద్ ఆరిఫా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ,బిసి, మరియు మైనారిటీస్ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు రవి రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హనుమంతయ్య, యునైటెడ్ ఫోరం నాయకులు అరుణమ్మ వేమయ్య గోపాలయ్య ప్రష్లీల తది తరులు పాల్గొని ఆరిఫాను ఘనం గా సన్మానించారు.ఆ మహనీయ రాలి పేరును తన పేరుగా ఆమె జన్మదినాన్ని తన జన్మదినంగా చేసు కోనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆరిఫా తెలిపారు.

పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లె: పాడి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు. శనివారం మండలంలోని నారిగానిపల్లి పంచాయతీ పూలకుంట్లపల్లిలో ఎమ్మెల్యే షాజహాన్ భాష నూతనంగా నిర్మించిన మినీ గోకులం ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని దీనికి నిదర్శనం ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమము అభివృద్ధి అన్నారు. రాష్ట్రంలో రెండు వేల 500 మినీ గోకులాలను నిర్మించినట్లు చెప్పారు. మండలానికి 29 మినీ గోకాల మంజూరు చేసినట్లు పేర్కొన్నారు ప్రారంభోత్సవంలో ఎంపీడీవో భాను ప్రకాష్ మండల పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్, ఏపీవో గౌరీ శంకర్, ఏపిఎం సాంబ శివ, జెఇ రెడ్డిశ్వర్ ,టెక్నికల్ అసిస్టెంట్ చిన్నప్ప సర్పంచ్ ఇంజం వెంకటరమణ ,మాజీ సర్పంచులు శ్రీనివాసులు, వెంకట రమణ, పూలకుంట్లపల్లి నాగరాజు, నాయ కులు టేకుపల్లి రా మ్మూర్తి, వెంకటరమణ, వికాస్ స్వామి,రంగాని వెంకటేష్, రెడ్డప్ప నాయుడు, లోక నాథ్ రాజు, సుబ్రమణ్యం రాజు, రమేష్ రెడ్డి, మట్లవారిపల్లి కృష్ణప్ప, ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలాజీ, క అమర, లోకేష్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

మతోన్మాద ప్రమాదంపై సదస్సు

విశాలాంధ్ర -కావలి: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు 27వ మహాసభలు నెల్లూరు నగరంలో జరగబోతున్న సందర్భంగా ఈరోజు సిపిఎం పార్టీ ఆఫీసులో పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన మతోన్మాద ప్రమాదంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ రమాదేవి గారు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశమని చెప్పి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక పాలనను సాగిస్తున్నాయని కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని ఈ దేశానికి ప్రమాదకరమైన విషయమని ప్రశ్నించిన వారిపై నిర్బంధాలు ప్రయోగిస్తున్నారని ప్రజలు ప్రశ్నించకుండా మతాల పేరుతో ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాయని అధికారాన్ని చలాయిస్తున్నాయని ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఈ రెండు మతాల మధ్య, కులాల మధ్య విద్వేషాలను పెంచుతుందని బిజెపి ప్రభుత్వ ప్రమాదకరమైన విధానాలకు మన రాష్ట్రంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, వైఎస్ఆర్ పార్టీలు ప్రశ్నించకుండా మద్దతును ఇస్తున్నాయని ఇది విచారకరమైన విషయమని మన రాష్ట్రంలో ప్రధానమైన విశాఖ స్టీల్ ప్లాంటును కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూస్తుంటే మన రాష్ట్రంలో ఉన్న పార్టీలు మాట్లాడకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని బిజెపి పార్టీ పరిపాలనలో ప్రాంతీయ పార్టీలను నిర్వీర్యం చేయడమే వారి పని అని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రయోజనాలు కాపాడేందుకు అన్ని రంగాల ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ అలు పెరగని పోరాటాలు చేస్తుందని ఈ సందర్భంలో మన రాష్ట్ర 27వ మహాసభలు వచ్చే నెల ఒకటి, రెండు, మూడు తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుతాయని ఈ మహాసభలకు ప్రజలు అన్ని విధాల తోడ్పడి మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి మాల్యాద్రి, రావి మాల్యాద్రి, తుమ్మల వెంక య్య, నరహరి, కృష్ణమోహన్, జి మధుసూదన్ రావుతోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్య సంస్థలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మదనపల్లె : చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని ముత్తు ఆంగ్ల మాధ్య పాఠశాలలో శనివారం ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్, అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవీఎస్ బాబు, సంస్థ జనరల్ సెక్రటరీ కవిత రాణి, ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజమ్మాల్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి రంగవల్లులతో వేడుకలు ప్రారంభించారు. భోగి మంటలతో ఆశ్రమంలో ఉన్న గోవులకు పూజ చేసి సంబరాలు చేసుకున్నారు. పాత వస్తువులన్నీ భోగి మంటల్లో దహనం చేసి మంచిని, కొత్తదనాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ సంక్రాంతి పండగను పట్టణాల్లో స్థిరపడిన పల్లెల వాసులందరూ తమ స్వగ్రామాలకు చేరుకుని కన్నుల పండగగా, కుటుంబ సమేతంగా జరుపుకునే తెలుగు వారి పండగ అన్నారు. రైతులు కష్టపడి పండించిన పంటను మొట్టమొదటి సారి దేవుడికి నైవేద్యం పెట్టి అందరూ క్షేమంగా సంతోషంగా ఉండాలని కోరుకుంటారని గుర్తు చేశారు. సంస్థ అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్ బాబు మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్ర దాయాల పైన పిల్లలందరికీ అవగాహనా కల్పించాలని, సంక్రాంతి పండుగ సందర్భంగా (పెద్దలకు) పూర్వీకులకు బట్టలు పెట్టి ఇష్టదై వాన్ని ప్రార్థిస్తారని తెలిపారు. నేడు విదేశాల్లో ఉంటూ సంస్థ కోసం రూ.10,500లు విలువ చేసే బీరువా వితరణ చేసిన గౌతమ్, వారి కుటుంబ సభ్యులుకు కృతజ్ఞతలు మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంగవల్లులు వేసిన వారికీ సంస్థ అధ్యక్షులు మరియు విశ్రాంత ఉపాధ్యాయులు రామకృష్ణతో కలిసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందచేశారు. అలాగే దాతలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు మదనపల్లెలో "కుల దహనం" సభ

కుల నిర్మూలనా వాదులు తరలిరావాలని బాస్ పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె: భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఆదివారం మదనపల్లెలో "కుల దహనం" పేరుతో కుల నిర్మూలనా చైతన్య సభను నిర్వహిస్తున్నామని, ఈసభకు బాస్ కార్యకర్తలు, నాయకులతోపాటు కుల నిర్మూలనా వాదులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఆ సంస్థ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ విజ్ఞప్తి చేశారు. భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద జబ్బు కుల వ్యవస్థ అని, అందుకే భారతదేశంలో అనేకమంది సంఘసంస్కర్తలు కుల నిర్మూలన కోసం ఉద్యమించారని, కుల దహనం పేరుతో బాస్ చెప్పట్టిన కుల నిర్మూలనా చైతన్య కార్యక్రమం దీనికి కొనసాగింపేనని ఆయన చెప్పారు. మదనపల్లె టౌన్, బెంగళూరు రోడ్డులోని కాలనీగేట్ అంబేడ్కర్ విగ్రహం వెనుక "డాక్టర్ అంబేడ్కర్ ప్రాంగణం" నందు మధ్యాహ్నం 12-30గంటల నుండి "కుల దహనం"సభ" జరుగుతుందని తెలిపారు. ఈచారిత్రక సభకు తమిళనాడు రాష్ట్రం నుండి వీసీకే పార్టీ సౌత్ ఇండియా కో - ఆర్డినేటర్ బాలసింగం, కర్ణాటక రాష్ట్రం నుండి గవర్నమెంట్ ఆఫ్ కర్ణాటక జానపద అకాడమీ చైర్మన్ గొల్లహళ్లి శివప్రసాద్, దళిత సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేష్, తెలంగాణ రాష్ట్రం నుండి వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ నుండి సామాజిక విశ్లేషకులు దుర్గం సుబ్బారావు గారు, కర్నూలు నుండి బహుజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్, అమరావతి నుండి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మేడికొండ సునీల్, యువ పారిశ్రామిక వేత్త మెండెం శ్రీనివాస్, వి. కోట నుండి బాస్ స్టేట్ కన్వీనర్ ఉలగనాధన్ గణపతి తదితరులు అతిధులుగా విచ్చేయుచున్నట్లు ఆయన తెలిపారు. సభలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ కు చెందిన కళాకారులు సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని శివప్రసాద్ తెలిపారు.

బాషా ఆసుపత్రి స్కానింగ్ పరికరాలు

జిల్లా కేంద్రానికి తరలింపు

విశాలాంధ్ర- పీలేరు:-పీలేరు పట్టణంలోని భాషా ఆసుపత్రిలోని స్కానింగ్ పరికరాలను అధికారులు జిల్లా కేంద్రానికి తరలించారు. గతంలో ఈ ఆసుపత్రి నందు లింగనిర్ధారణ పరీక్షలు ఎక్కువగా కొనసాగేవి. పలు మార్లు మెడికల్ అధికారులు ఆసుపత్రికీ ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిపై పలు కేసులు నమోదు చేశారు. అయిన షరా మాములు గానే యధావిధిగా లింగనిర్ధారణ కొనసాగుతూనే ఉంది.పలు కేసులు ఉన్న దృష్ట్యా ఆసుపత్రిని అధికారులు సిజ్ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం నేరుగా భాషా ఆసుపత్రిని సందర్శించి అక్కడ ఉన్న స్కానింగ్ పరికరాలను తీసుకొని జిల్లా కేంద్రానికి తరలించారు.

విష్ణు ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర -మను బోలు:స్థానిక విష్ణు దేవాలయంలో శనివారం భారీ అన్నదానం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి ముగిసిన తర్వాత ద్వాదశి నాడు ఉప వాస దీక్ష ముగిసిన తర్వాత భక్తులు స్థానిక విష్ణు దేవాలయంలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్న కేశవ స్వామికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హనుమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమనకు కోడూరు సుబ్బారాయుడు-పద్మావతమ్మ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు.

నూతన బస్సు ప్రారంభించిన డిపో మేనేజర్

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు ఆర్టీసీ డిపోకి రెండు నూతన బస్సులు కేటాయించారు. అందులో ఒక్క బస్సును శనివారం రాపూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అనిల్ కుమార్ రాపూరు నుంచి నెల్లూ రు మీదుగా కడప కి వెళ్లే నూతన బస్సును ప్రారంభించారు. ముందుగా నూతన బస్సుకు డిపో మేనేజర్ పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ ఎఫ్ఎస్ కె కరిముల్లా, ఎస్టీఐ యం. డీ బషీర్ అహ్మద్,ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

మహాచండీ యాగానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన పత్రి బ్రహ్మయ్య స్వామి

విశాలాంధ్ర- కావలి రూరల్: శ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠం ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం రాజువారి చింతలపాలెంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న మహా చండీ యాగానికి విచ్చేయవలసిందిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని శ్రీశ్రీశ్రీ విజయదుర్గ ఆస్థాన పీఠం వ్యవస్థాపకులు పత్రి వీర బ్రహ్మయ్య స్వామి శనివారం ఆహ్వానించారు. మహ చండీ యాగం కు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజు వారి చింతల పాలెంలోని శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ ఆస్థాన పీఠంలో నిర్వహించే కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మహ చండీయాగం విశిష్టతను ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, రాజువారి చింతలపాలెం టీడీపీ సీనియర్ నాయకులు గుంటూరు మల్లికార్జున, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు టిడిపి నేతలు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలం అక్కంపేట గ్రామంలోని ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు వందమందికి దుప్పట్లను

టిడిపి నేతలు శనివారం పంపిణీ చేశారు.ఎస్టీ కాలనీలో నిరుపేద కుటుంబాలు చలికి వణుకుతున్నాయని తమ దృష్టికి రావడంతో స్పందించి టిడిపి నేతలు ఏలూరు కోదండరామిరెడ్డి, ఎస్.కె అమీర్ భాష దుప్పట్లను పంచిపెట్టారు. రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని సేవలు చేసేందుకు ముందుకెళ్తామని అన్నారు. పేదలకు సేవ చేయాలని ఉద్దేశంతో టిడిపి నేతలు దుప్పట్ల పంపిణీ పై గ్రామస్తులు హర్షణ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూండ్ల దసరథ రామిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి,వేణురెడ్డి, ఆంజనేయులు, సురేష్ రెడ్డి ,బాలయ్య,సుధాకర్, ఓసూరయ్య, చిన్నయ్య పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది పనితీరుపై ఎమ్మెల్యే ఇంటూరి అసంతృప్తి

పై అధికారులకు ఫిర్యాదు -ల్యాబ్ టెక్నిషన్ పై మూకుమ్మడిగా ఫిర్యాదులు

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని చాకిచెర్ల పంచాయతీలో ఏర్పాటు చసిన మినీ గోకులం ప్రారంభోత్సవానికి కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం వరుస కథనాలతో వివాదాలకు కేంద్ర బిందువుగా మారిప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోని చాకిచెర్ల ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .రికార్డులను పరిశీలించగా కొన్ని ఆశక్తి కరమైన సంఘటనలు వెలుగు చూశాయి అందరినీ గాడిలో పెట్టవలసిన మెడికల్ ఆఫీసర్ గత రెండు రోజులుగా రిజిస్టర్లో సంతకాలు చేయకపోవడం, కొందరైతే తర్వాత రోజు సంతకాలు కూడా చేసి ఉండటాన్ని గమనించి విధుల్లో ఉన్న డాక్టర్ ను వివరణ కోరగా ఎదో పొంతన లేని సమాధానం చెప్పడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.అక్కడ విధులు నిర్వహిస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ తీరుపై అక్కడ ఉన్న ప్రజలు నాయకులు మూకుమ్మడి గా ఫిర్యాదు చేయడంతో వెనువెంటనే జిల్లా అధికారుల తో ఫోన్ లో ఫిర్యాదు చేసి తనిఖీ లు జరిపి వైద్యశాలను గాడి లో పెట్టాలని కోరారు.కొందరు సిబ్బంది శాసన సభ్యులు వస్తున్నారు అని తెలిసికూడా మొహం చాటేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మిరియం భాస్కర్ ,సుదర్శి శ్రీను,చేతల భాస్కర్,కోల్లు రమణయ్య, పోలుబోయిన శ్రీను,కోమట్ల వెంకట రామ రెడ్డి,పెళ్లెటి వెంకట రామి రెడ్డి,గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర -కందుకూరు రూరల్: ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి వేడుకలు ముందస్తుగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి రామయ్య కుటుంబం ఆధ్వర్యంలో వస్త్రాల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామయ్య మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సిబ్బందిని గౌరవించడం తమ కుటుంబ ఆశయం అని చెప్పారు. కాలేజీ అభివృద్ధి, ప్రగతికి సిబ్బంది అంకితభావం ముఖ్యమైన పాత్ర పోషించిందని, సిబ్బందే తమ సంస్థకు అతిపెద్ద ఆస్తి అని రామయ్య పేర్కొన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ కాలేజీ సిబ్బందిని కుటుంబ సభ్యులుగా చూసే విధంగా మేనేజ్మెంట్ వ్యవహరిస్తుందని చెప్పారు. సిబ్బందికి ఆరోగ్య బీమా, సుకన్య సమృద్ధి యోజన వంటి సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ డా. సి.హెచ్.రవి కుమార్ మాట్లాడుతూ, ప్రకాశం మేనేజ్ మెంట్ ఉద్యోగుల వృత్తి అవస రాలతో పాటు వ్యక్తిగత అవసరాలను కూడా తీర్చుతున్నదని. అలాంటి మేనేజ్మెంట్ సిబ్బందికి వరం అన్నారు.వస్త్రాల పంపిణీ కార్యక్రమంలో ఆర్ అండ్ డి డీన్ డా.ఎం.లక్ష్మణరావు,వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు

కూటమి ప్రభుత్వంలో యువతకు పెద్దపేట

విశాలాంధ్ర- ముత్తు కూరు: ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో యువతను ప్రోత్సహించేందుకై క్రీడా రంగాన్ని కూడా ప్రోత్సహిస్తున్నారని జనసేన సర్వేపల్లి నియోజకవర్గం సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. శనివారం సంక్రాంతి సందర్భంగా మండలంలోని ముసునూరు వారి పాలెం పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తుకూరు మండలంలోని కెపి యూత్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతోందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదట సంక్రాంతిని పురస్కరించుకొని క్రీడారంగాన్ని యువతని ప్రోత్సహించే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని ముత్తుకూరు మండలంలో కొత్తపాలెం యూత్ ఆధ్వర్యంలో నాలుగు రోజులపాటు వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుందన్నారు. ఆదే విధంగా 2026 లో సంక్రాంతికి నియోజకవర్గస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇందులో విజేతలకి మొదటి ప్రైజ్ 12,000 రెండవ ప్రైస్ 7,000 మూడవ ప్రైస్ 4,000 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, పొదలకూరు మండల నాయకులు నారదాసు రవి, సందూరి శ్రీహరి ,కావలి మస్తాన్ టోర్నమెంట్ నిర్వహణ కేపీ యూత్ అధ్యక్షుడు ఎల్లికం గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ ఋణాలకోసం దరఖాస్తు చేసుకోండి :ఎంపిడివో

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:.లింగసముద్రం మండలంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇతర కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కల్పించడం కొరకు మొత్తం 44 మందికి సబ్సిడీతో కూడిన ఋణములు బ్యాంకులు ద్వారా అందించుటకు ఈనెల 16వ తేదీ లోపల ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని లింగసముద్రం ఎంపిడిఓ కట్టా శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా 30 మంది చంద్రన్న స్వయం ఉపాధి ద్వారా 4 మంది బిసి అండ్ ఇబిసి కార్పొరేషన్ ద్వారా జనరల్ మెడికల్ షాప్ కొరకు రెడ్డి 1 ఏపీ ఈ బి సి 2 కమ్మ కార్పొరేషన్ 2 రెడ్డి కార్పొరేషన్ 3 ఆర్యవైశ్య కార్పొరేషన్ 1 బ్రాహ్మణ కార్పొరేషన్ 1 సబ్సిడీతో కూడిన ఋణములు ఇచ్చుటకు ఈనెల 16వ తేదీ లోపు ఆన్లైన్ చేసుకోవాలని కోరారు.అందుకొరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులం సర్టిఫికేట్, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్, బ్యాంక్ పాస్ పుస్తకం,పాస్పోర్ట్ సైజు ఫోటో, సెల్ ఫోన్ నెంబర్ తో సచివాలయం నందు కానీ ఆన్లైన్ సెంట్రల్ నందు కానీ అప్లై చేసుకోవాలని ఎంపిడీఓ కట్టా శ్రీనివాసులు కోరారు.

కార్యకర్తను పరామర్శించిన పొడపాటి సుధాకర్

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని కరేడు పంచాయతీ అలగాయ పాలెంలో యాక్సిడెంట్లో దెబ్బ తగిలిన కోమట్ల తిరుమలరెడ్డి అనే కార్యకర్తను తెలుగు దేశం పార్టీ మండల సమన్వయకర్త పొడపాటి సుధాకర్ పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సాధారణ కార్యకర్తకు కూడా ఇంత విలువ ఇచ్చినందుకు అంత అండగా ఉన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెల్లేటి వెంకటరామిరెడ్డి కోమట్ల వెంకటరామిరెడ్డి కోమట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

ఆదాయం రూ7,59,050రూ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 7,59,050రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె. వి.సాగర్ బాబు తెలి పారు. మొత్తం 7,59,050రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇస్తాం:ఎమ్మెల్యే దగుమాటి

విశాలాంధ్ర- కావలి రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు నిర్మించి ఇస్తామని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయానికి సంబందించిన 79 విద్యుత్ కనెక్షన్ల కు స్విచ్ ను ఆన్ చేశారు. 60 లక్షల రూపాయలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపన చేసారు. గౌరవరం సచివాలయంను, ఆరోగ్య కేంద్రంను, రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల గౌరవరం గ్రామస్తుల కల ఈరోజు నెరవేరిందని అన్నారు. పొలం ఉన్నా, పండించుకునే శక్తి ఉన్నా, డీజిల్ పెట్టి మోటార్ల ద్వారా నీటిని పొలాలకు పంపించే దుస్థితి ఉండేదని అన్నారు. రైతు బిడ్డగా నేడు విద్యుత్ కనెక్షన్లను ప్రారంభించి మీకు అందించడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. వెలుగులు నింపే విద్యుత్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, మేమున్నామన్నా భరోసా ప్రజలకు కల్పించాలని కోరారు. పిల్లివాగు, చిప్పలేరు ఆధునీకరణ కొరకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని, అన్నీ అనుకూలిస్తే జూన్ నాటికి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల అన్ని అవసరాలు తీరుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రాజకీయంగా గౌరవాన్ని తెచ్చిన గ్రామం గౌరవరం అని తెలిపారు. ఈ గ్రామంతో అనుబంధం ఉందని అందుకే దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. మీ ఇంటి బిడ్డ పోటీ చేసిన విధంగా నన్ను ఆదరించి గెలిపించినందుకు అత్యధిక మెజార్టీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. సోమశిల జలాలు పుష్కలంగా గౌరవరానికి తీసుకొస్తానని తెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపిడివో శ్రీదేవి, రూరల్ సిఐ రాజేశ్వరరావు, పంచాయతీ రాజ్ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలను శుక్రవారం నిర్వహించారు. సంబరాల్లో ముఖ్య అతిధిలుగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, కమిషనర్ సూర్య తేజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని రకాల సంప్రదాయక ఏర్పాట్లతో నెల్లూరు నగర పాలక సంస్థ ప్రాంగణంలో సంక్రాంతి వైభవం ఉట్టిపడుతోందని తెలిపారు. ముఖ్యంగా భవిష్యత్ తరాల వారికి మన సంస్కృతి, సంప్రదాయాలు, కట్టుబాట్లు, మన పండుగలు గుర్తుండేలా ప్రతి ఏటా నగరపాలక సంస్థ కార్యాలయంలో అద్భుతమైన అలంకరణలను ఏర్పాటుచేసి, పండుగను అత్యంత శోభితంగా అధికారులు, సిబ్బంది అందరితో కలిసి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. మన పిల్లలకు సంక్రాంతి భోగి కనుమ పండుగల విశిష్టతను తెలియజేసి పండుగలో భాగమైన భోగి మంటలు, గొబ్బెమ్మలకు పూజలు, కోలాట ప్రదర్శనలు, రంగవల్లుల అలంకరణలు, హరిదాసు వేషధారణ, సాంప్రదాయ దుస్తులు వంటి వాటిని పరిచయం చేస్తూ తర్వాతి తరాలకు పండుగను తీసుకెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మేయర్ వెల్లడించారు. సంబరాల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన కోలాటం, గంగిరెద్దుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యాలయ ప్రాంగణంలో భోగిమంటలను మేయర్ కమిషనర్ వెలిగించారు. డిజే పాటలకు సిబ్బంది చేసిన నృత్యాల్లో మేయర్, కమిషనర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ సత్తార్ భాష, నగర పాలక సంస్థ అన్ని విభాగాల, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్సై

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు హైస్కూల్‌లో ఎన్ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను శనివారం మనుబోలు ఎస్సై రాకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యం అన్నారు. గెలుపు ఓటములు దైవాదీనం అని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. క్రీడల్లో అందరూ గెలవలేరని ఒకరే గెలుస్తారని కనుక ఎలాంటి గొడవలు లేకుండా సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. క్రీడాల్లో పాల్గొనడం వలన ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉంటారని సూచించారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న వారికి ఆర్గనైజర్స్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఆర్గనైజర్స్ సీనియర్ జర్నలిస్టు బాబుమోహనదాస్ సాయి సతీష్ ఎస్సై ను శాలువా తో సత్కరించారు. అనంతరం ఆయన టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో మొదటి బహుమతి 20000 ద్వితీయ బహుమతి 15000 తోపాటు మ్యాన్ ఆఫ్ ది సీరి వెస్ట్ బౌలర్ బెస్ట్ బ్యాట్స్మెన్ వంటి బహుమతులు కూడా ఉన్నాయని ఆర్గనైజర్స్ తెలిపారు. మొదటి మ్యాచ్ యాచవరం వర్సెస్ మనుబోలు కింగ్స్ తలపడ్డాయి హైస్కూల్లో సంక్రాంతి క్రికెట్ సందడి కనిపించింది.

శాశ్వత సభ్యత్వం తీసుకున్న బొట్లగుంట హరిబాబు

విశాలాంధ్ర- కొండా పురం: తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం పట్ల నాయకులు ఆసక్తి చూపాలని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న కొండా పురం మండల మాజీ మండల కన్వీనర్ బొట్లగుంట హరిబాబుని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఒక లక్ష రూపాయలు చెల్లించి నియోజకవర్గం లోని నాయకులందరూ శాశ్వత సభ్యత్వం తీసుకొని ఆదర్శంగా నిలవాలన్నారు. నాయకులందరూ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించాలని తెలిపారు అనంతరం విశాలాంధ్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు

ఇళ్ల కేటాయింపులలో

తప్పులు సరిదిద్దండి: ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :అర్హులైన ప్రభుత్వం పేదలకు యిచ్చిన ఇళ్ళు, ఇళ్ల స్థలాలలో అవకతవకలు సరిదిద్దాలని కోరారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి . నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని తహసీల్దార్లు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తహసీల్దార్లు, ఎంపిడిఓలు హౌసింగ్ అధికారులు పరస్పరం సమన్వ యంతో పని చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోవూరు నియోజకవర్గ పరిధిలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు కొడవలూరు మండలాలలో గత ప్రభుత్వం వేసిన లేఅవుట్ల ఖాళీ ప్లాట్లు గుర్తించాలని ఎమ్మెల్యే ప్రశాంతి అధికారులను ఆదేశించారు. ఎవరికి కేటాయించని ఖాళీ ప్లాట్లు వుంటే అర్హులను గుర్తించే వెంటనే వారికి మంజూరు చేయాలని కోరారు. గతంలో అనర్హులకు ప్లాట్లు లేదా ఇళ్ళు కేటాయించివుంటే వాటిని అర్హులైన పేదలకు అందచేయాలన్నారు. ఈ సమావేశంలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు కొడవలూరు తహసీల్దార్లు, ఎంపిడి ఓలు మరియు హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించిన డిఎస్‌పి

విశాలాంధ్ర -కావలి : అంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించడం మన అదృష్టమని కావలి డిఎస్‌పి పేర్కొన్నారు. శనివారం కావలి డిఎస్‌పి కార్యాలయంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో రూపొందించిన అంబేద్కర్ క్యాలెండర్‌ను డిఎస్‌పి ఆవిష్కరించారు. అంబేద్కర్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు మీద మహెూత్తరమైన క్యాలెండర్ రూపొందించి ప్రజలకు అందించడం క్యాలెండర్‌ను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. సీనియర్ లాయర్ వై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతి సంఘటనకు సంబం ధించి క్యాలెండర్‌ను రూపొందించి లక్ష్యాలను తెలియ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి, టూటౌన్ సిఐ గిరిబాబు, సి పాపారావు, టిడిపి నాయ కులు సుకుమార్, లాయర్ ప్రసన్నకుమార్, యానాది సంఘం జిల్లా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ, గిరిజన నాయకులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు. ఆంబేద్కర్ క్యాలెండర్ ఆవిష్కరించి ఆయన ఆశయాల కోసం పోరాడాలని వారు తెలిపారు.

విపిఆర్ ఇంట టిడిపి సంబరాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం యువ నాయకుడు మంత్రి లోకేష్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు వేమిరెడ్డి దంపతులు. కోవూరు నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలు సాధించిన సందర్భముగా నెల్లూరులోని మాగుంట లేఅవుట్ లోని వేమిరెడ్డి నివాసంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఐకమత్యమే మహాబలంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయడం వల్లే లక్ష సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకోగలిగామన్నారు. పార్టీని బలోపేతం చేసేందుకు కష్టపడుతున్న కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని భరోసా యిచ్చారు. అనంతరం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 2024 అక్టోబర్ 26 ఇప్పటి దాకా సొంత పనులు కూడా వదిలి పార్టీ కోసం మీరు పడ్డ కార్యకర్తల కష్టార్జితమే నియోజకవర్గంలో లక్ష మందిని పార్టీ సభ్యులుగా చేర్చుకోగలిగామన్నారు. చంద్రబాబు నాయుడు గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇల్లిల్లు తిరిగి ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే కార్యకర్తలకు జరిగే ప్రయోజనాలు చెప్పికష్ట పడ్డ నాయకులు కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియచేసారు. ఐకమత్యంతో పని చేసి కోవూరు గడ్డ తెలుగుదేశం నేటి కార్యకర్తల్లే రేపటి నాయకులన్న వాస్తవాన్ని గుర్తించి ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త యిదే స్ఫూర్తితో ఐకమత్యంగా పనిచేసి చంద్రబాబు నాయకత్వంలో లోకేష్ బాబు గారి సారధ్యంలో 2029లో కూడా అధికారం మనదే ఎలుగెత్తి చాటాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బుచ్చి, కోవూరు, ఇందుకూరుపేట, విడవలూరు కోడవలూరు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామికి తిరుచ్చి పల్లకి సేవ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన క్షేత్రం నందు శనివారం సందర్భంగా ఉదయం గం.4.00 శ్రీ స్వామి వారికిఅభిషేకం,గం.10.30. కు శ్రీవార్లకుకళ్యాణోత్సవం, మరి యు సాయంత్రం గం.5.30. లకు చెంచులక్ష్మీ, ఆదిలక్ష్మి సమేత నరసిం హ స్వామి వారి కి తిరుచ్చి పల్లకి సేవ ప్రధానార్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళవాయిద్య గిరిజనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ సేవ(ఊంజల్ సేవ) వైభవంగా నిర్వహించారు.